# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 205 పేజీలు - 6 సోమవారం 17 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16:** తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు.తెలంగాణలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ద్రోణి ప్రభావంతో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే ఛాన్స్ ఉన్నట్లు పేర్కొంది. అలాగే రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది.



## - మస్క్ ట్వీట్ వేళ రాహుల్ కీలక వ్యాఖ్యలు

# ఈవీఎంలు 'బ్లాక్ బాక్స్'లాంటివి..

**తొలి అక్షరం/ఢిల్లీ, జూన్ 16 :** హ్యాకింగ్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ను తొలగించాలంటూ టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ చేసిన ట్వీట్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.అమెరికాతో పోలిస్తే భారత్‌లోని ఈవీఎంలను ఏ నెట్‌వర్క్ లేదా మీడియాతో కనెక్ట్ అవ్వని విధంగా రూపొందించారని కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆయన ట్వీట్‌కు ఇప్పటికే బదులిచ్చారు. ఈ పరిణామాల నడుమ ఓటింగ్ యంత్రాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌లు కీలక వ్యాఖ్యలు చేశారు."భారత్‌లోని ఈవీఎంలు 'బ్లాక్ బాక్స్'లాంటివి. వాటిని పరిశీలించడానికి ఎవరికీ అనుమతి ఉండదు. సంబంధిత సంస్థల్లో జవాబు దారీతనం లోపించినప్పుడు.. ప్రజాస్వామ్యం మిథ్యగా మారి, మోసాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది" అని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు చేశారు. "టెక్నాలజీ అనేది సమస్యల పరిష్కారానికి ఉద్దేశించింది. ఒకవేళ అదే సమస్యలకు కారణమైతే దాన్ని పక్కన పెట్టాలి. ప్రపంచవ్యాప్తంగా అనేక ఎన్నిక ల్లో ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు వాటి ట్యాంపరింగ్ ముప్పు గురించి బహిరం గంగా చెబుతున్నారు. మన దేశంలో మాత్రం వాటినే ఉపయో గించాలని పట్టుబట్టడం వెనుక కారణమేంటో భాజపా స్పష్టం చేయాలి" అని అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. రానున్న అన్ని ఎన్నికలను బ్యాలెట్ విధానంలోనే నిర్వహించాలని ఉద్ఘాటించారు.

**అమెరికా ఎన్నికల్లో ఈవీఎంలు వద్దు : ఎలాన్ మస్క్**

అమెరికా నియంత్రణలోని ప్యూర్టో రికోలో ఇటీవల నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన మస్క్.. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడం ద్వారా హ్యాకింగ్‌ను నివారించొచ్చని సూచించారు. ఇంటర్నెట్‌కు అనుసంధా నించేలా తయారు చేసిన ఈవీఎంలను వినియోగించే అమెరికా లేదా ఇతర దేశాల్లో మస్క్ చెప్పిన విషయాన్ని అన్వయి ంచుకో వచ్చని రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. భారత ఈవీఎం లకు బ్లూటూత్, వైఫై, ఇంటర్నెట్‌లతో కనెక్టివిటీ ఉండదని, వీటిని రీప్రోగ్రామ్ చేయడం కూడా కుదరదని చెప్పారు.

## జమ్మూకాశ్మీర్‌లో శాంతి భద్రతలపై అమిత్ షా సమీక్ష





**తొలి అక్షరం/ఢిల్లీ, జూన్ 16:** జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉగ్రవాద దాడుల నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు.ఇక జూన్ 29వ తేదీ నుంచి అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానుంది.సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లకు ఆస్కారం ఉందని ఈ నేపథ్యంలో వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో పెరగనున్న మద్యం ధరలు?

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16:**రాష్ట్రంలో మద్యం ధరలు పెరగనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మద్యం ధరలు పెంచుతారు.2022 మార్చిలో లిక్కర్ రేట్లు పెంచారు.మళ్లీ ఈ ఏడాది మార్చిలోనే పెంచాల్సి ఉంది. కానీ ఎన్నికల కారణంగా ధరల పెంపు వాయిదా పడింది. అన్ని బ్రాండ్ల మద్యంపై 20 నుంచి 25 శాతం వరకు ధరలు పెంచ నున్నట్లు సమాచారం.రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా ఏటా రూ.37 వేల కోట్ల ఆదాయం సమకూరుతోంది.



## త్వరలో మహిళలకు రూ.2,500: మంత్రి సీతక్క

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16** : తెలంగాణలో మహిళలకు ప్రతి నెలా రూ.2,500 సాయం అందించే పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5లక్షలు అందించే పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు వచ్చే 5 ఏళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు అందించాలని బ్యాంకులకు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు.



## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16:** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయపడ్డారు.



## మెదక్ అల్లర్లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక ఆదేశాలు

**తొలి అక్షరం/మెదక్, జూన్ 16:** మెదక్ అల్లర్ల ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు. తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి మెదక్ పట్టణంలో చోటుచేసుకున్న అల్లర్ల ఘటనపై పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు.సమాజంలో అశాంతిని నెలకొల్పే విధంగా ఎవరు వ్యవహరించినా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.బాధితుల పక్షాన పోలీసులు నిలబడటమే కాకుండా, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనలో బాధితులపై అక్రమ కేసులు బనాయించడం కానీ, అమయాకులను ఇబ్బందులకు గురిచేసే చర్యలను కానీ చేపట్టొద్దని బండి సంజయ్ తేల్చి చెప్పారు.మెదక్ ఘటనలో పోలీసులు తీసుకునే చర్యల ఆధారంగానే పరిస్థితులు చక్కబడతాయన్నారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో ఏ ఒక్కరికీ కొమ్ముకాయకుండా నిష్పక్షపా తంగా వ్యవహరించాలని బండి సంజయ్ పోలీసులకు సూచించారు. కాంగ్రెస్ హయాంలో శాంతిభద్రతలు లేకుండా పోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేకుండా పోయాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం రాత్రి మెదక్ పట్టణంలో చోటు చేసు కున్న పరిణమాలపై ఆయన ఎక్స్(ట్విట్టర్) వేదికగా స్పందిం చారు. కేసీఆర్ అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ ఎలాంటి మత కల్లోలాలు లేకుండా పూర్తి ప్రశాంతంగా ఉండేవని కేటీఆర్ చెప్పుకొచ్చారు. గతంలో ఎప్పుడూ మత కల్లోలాలు లేని ప్రశాంత పట్టణమైన మెదక్?లో ఈ పరిస్థితి రావడం సిగ్గుచేటని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. శనివారం రాత్రి మెదక్ పట్టణంలో ఓ వర్గం వారు గోవులను తరలిస్తున్నారనే సమాచారం అందటంతో, మరో వర్గం వారు పట్టణ శివారులోని బంగ్లా చెరువు సమీపంలో, నర్సిఖేడ్‌లో అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇరువర్గాలు దాడులు చేసుకోవడంతో పలువురికి గాయా లయ్యాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్ : కేసీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముస్లిం శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.



## బీఆర్ఎస్ పార్టీకి కొత్త బాస్?



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :**బీఆర్ఎస్ అధ్యక్ష పదవి నుంచి కేసీఆర్ వైదొలగనున్నట్లు సమాచారం.ఈ క్రమంలోనే మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకు అధ్యక్ష పదవి బాధ్యతలు ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కేసీఆర్ గౌరవాధ్యక్షుడిగా ఉండనున్నారని సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.కాగా,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## కేసీఆర్‌పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :**కేసీఆర్ లేఖపై తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పందించారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ తీరు దొంగే పోలీసులను బెదిరించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.పవర్ కమిషన్ విచారణకు కేసీఆర్ సహకరించకపోవడం అంటే ఆయన నేరాన్ని అంగీకరించినట్టేనని కీలక వ్యాఖ్యలు చేశారు.అవే తప్పులు చైనాలో చేసి ఉంటే ఉరి తీసేవారని వ్యాఖ్యానించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వెడ్మ దంపతులు




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కుటుంబ సమేతంగా కలిజారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాద్ లో ఆదివారం సీఎంను తన సతీమణి వెడ్మ దృపద,పిల్లలు తనీష్ పటేల్,నితీష్ పటేల్. లతో కలిసి సీఎం ను కలిసారు.సీఎం వారిని సాధారంగా ఆహ్వానించి ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.చిన్నారులను ఆశీర్వదించారు.

## నేటితో ముగుస్తున్న తెలంగాణ సీపీగెట్ దరఖాస్తుకు తుది గడువు

### - జూలై 5 నుంచి పరీక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :**తెలంగాణ రాష్ట్రంగా ఉన్న యూనివర్సిటీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఎంఏ,ఎంకాం, ఎంఎస్సీ తోపాటు ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ తదితర కోర్సుల్లో చేరేందుకు నిర్వహిస్తున్న సీపీగెట్‌కు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు నేటితో ముగుస్తుంది.జూన్ 17 సోమవారంతో ఆన్‌లైన్ దరఖాస్తు గడువు ముగియనుందని కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సీపీగెట్‌కు ఇప్పటి వరకు 52 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థు లు ఆలస్య రుసుం లేకుండానే నేటికీ గడువు సమయం ముగిసే లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కాగా తెలంగాణ సీపీగెట్ 2024 పరీక్ష జూలై 5న జరగనున్నాయి.



# మోదీ ప్రచారం, మాది విజయం: శరద్ పవార్

### - 2019లో 23 సీట్లు 2024లో ఎన్నికల్లో బీజేపీ కేవలం 9 సీట్లు - 18కి పైగా లోక్సభ స్థానాల్లో మోదీ ప్రచారం చేశారు. 15 స్థానాల్లో ఎన్డీఏ ఓటమి - తనను వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదు




**తొలి అక్షరం/ముంబై, జూన్ 16 :** మహారాష్ట్రలో ఇటీవల జరిగిన లోక్సభ ఎన్నికల్లో విపక్ష మహా వికాస్ అఘాడికి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంవీఏ నేతలు శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, పృధ్వీరాజ్ కపూర్ సంయుక్తంగా శనివారంనాడు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడైతే రోడ్ షోలు, ర్యాలీలు నిర్వహించారో అక్కడ తాము గెలిచామని ఈ సందర్భంగా శరద్ పవార్ అన్నారు. ఎంవీఏకు అనుకూలంగా రాజకీయ వాతావరణాన్ని మోదీ సృష్టించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనాతా పార్టీకి, ఎన్డీఏకు గట్టి దెబ్బ తగిలిన మూడు రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. 2022 జూన్లో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు ఏర్పడి, చీలిక గ్రూపులు బీజేపీతో చేతులు కలిపి అధికారంలోకి వచ్చిన అనంతరం మహారాష్ట్రలో జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 9 సీట్లు గెలుచుకుంది. 2019లో బీజేపీ 23 సీట్లతో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల కమిషన్ డాటా ప్రకారం, మోదీ ప్రచారం చేసిన మెజారిటీ సీట్లలో ఎన్డీఏ ఈసారి విజయం సాధించడంలో విఫలమైంది. మహారాష్ట్రలోని 18కి పైగా లోక్సభ స్థానాల్లో మోదీ ప్రచారం చేశారు. వాటిలో 15 సీట్లలో ఎన్డీఏ ఓటమి చవిచూసింది కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహా వికాస్ అఘాడి కలి సే పనిచేస్తుందని ఉద్ధవ్ థాకరే శనివారంనాడు జరిగిన మీడియా సంయుక్త సమావేశంలో తెలిపారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో బాసటగా నిలిచిన సిటిజన్ గ్రూపులు, వివిధ యూటూబ్ ఛానెళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత పృధ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ, తమ కూటమిలో ఎక్కువ-తక్కువలు లేవని, ప్రతి అసెంబ్లీ సీటును పరిగణనలోకి తీసుకుని సీట్ల షేరింగ్ పై నిర్ణయాలు తీసుకుంటామని, ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపామని చెప్పారు.

## ధరణి సమస్యలపై కాంగ్రెస్ సర్కార్ ఫోకస్?




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :**తెలంగాణలో ధరణి సమ స్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్లను వారం రోజుల్లోగా పరిష్క రించాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు.డేటా కరెక్షన్స్,మ్యుటేషన్,సక్సేషన్ లాంటి దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్‌లో ఉండడంతో నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం.అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలు ఎదుర్కొంటున్నాయంటోంది తెలంగాణకాంగ్రెస్ ప్రభుత్వం.ఆ సమస్యల నుంచి రిలీఫ్ కలిగించేందుకు ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి,భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తేవాల్సిన మార్పులు అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది.ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థలోని ధరణిని ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంది.ఈ నేపథ్యం లోనే ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది ప్రభుత్వం.

## జస్టిస్ నరసింహారెడ్డికి కేసీఆర్ భయపడుతున్నారు: ఎమ్మెల్సీ జవన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో విచారణ అధికారి జస్టిస్ నరసింహారెడ్డికి మాజీ సిఎం కేసీఆర్ భయపడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ విచారణకు సహకరించకపోతే అవినీతికి పాల్పడినట్లు అంగీకరించినట్టేనని చెప్పారు. విద్యుత్ కొనుగోళ్లపై వివరణ ఇవ్వాలని కెసిఆర్ కు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ నోటీసులు ఇచ్చారు. జూన్ 15లోపు కమిషన్ ముందు హాజరుకావాలని తెలిపింది. నిన్నటితో ఇచ్చిన గడువు ముగుస్తున్న క్రమంలో.. జస్టిస్ నరసింహారెడ్డిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కమిషన్‌కు కెసిఆర్ 12 పేజీల లేఖ రాశారు.దీనిపై జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పవర్ కమిషన్ చైర్మన్ నసింహారెడ్డిని వైదొలగమనడానికి కేసీఆర్ ఎవరు అని ప్రశ్నించారు. న్యాయ వ్యవస్థను కేసీఆర్ కించపరుస్తున్నారని మండిపడ్డారు. విచారణ ఎదుర్కోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర ప్రజలపై రూ.40వేల కోట్ల భారం పడిందని చెప్పారు. బొగ్గు లభ్యత ఉన్న రామగుండంలో కాదని దామరచర్లలో థర్మల్ విద్యుత్ ప్లాంట్ ను ఎందుకు నిర్మించారని నిలదీశారు. సోలార్ పవర్ తో యూనిట్ రూ.3 విద్యుత్ లభిస్తుందని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ అసలు అవసరం లేదని జీవన్ రెడ్డి అన్నారు.



## ఎంఎల్ఏ రాజా సింగ్ అరెస్ట్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** మెదక్‌లో జంతు వధకు సంబంధించి అల్లర్లు జరగడం తెలిసిందే. దుకాణాలు, వాహనాలు ధ్వంసం అయ్యాయి. రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో రాజ్ అరుణ్ అనే యువకుడు కత్తిపోట్లకు గురికాగా, నార్సింగ్ అనే యువకుడు రాళ్ల దాడిలో గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో, మెదక్ వెళ్లేందుకు ముంబయి నుంచి హైదరాబాద్ వచ్చిన గోషామహల్ ఎంఎల్ఏ రాజాసింగ్‌ను పోలీసులు ఎయిర్ పోర్టులో అరెస్ట్ చేశారు.తాను మెదక్ వెళతానని రాజాసింగ్ ముందుగానే ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆయన ముంబయి నుంచి వస్తున్నారని తెలుసుకుని, శంషాబాద్ ఎయిర్ పోర్టులోనే అదుపులోకి తీసుకున్నారు. అటు, మెదక్‌లో బీజేపీ శ్రేణులు బంద్‌కు పిలుపునిచ్చా యి. ఐజీ రంగనాథ్, ఎస్పి బాలస్వామి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మెదక్‌లో శాంతిభద్రతలు విఫలం కావడం సిగ్గుచేటు: కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రశాంతంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైందని, మెదక్‌లో శాంతిభద్రతలు విఫలం కావడం సిగ్గుచేటు అని కెటిఆర్ తన ట్విట్టర్‌లో మండిపడ్డారు. మెదక్ జిల్లా కేంద్రంలో బిజెపి బంద్ కొనసాగుతోంది. గోవుల తరలింపు, జంతువధపై ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిజెపి నేతలు మెదక్ బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో మెదక్ పట్టణంలో వర్తక, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి.

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇంధన ధరల పెరుగుదల: మంత్రి కిషన్‌రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :**దేశంలో ఎన్నికలు ముగిసిన తరుణంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇంధన ధరలు పెరుగుతున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే అధిక ఇంధన ధరలు, అధిక ద్రవ్యోల్బణం, సామాన్య ప్రజలపై భారమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. కర్నాటకలో ఇంధన ధరలను పెంచడంపై కిషన్ రెడ్డి ఆదివారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇంధన ధరలు పెరుగుతున్నాయని ధ్వజమెత్తారు. కర్నాటకలో లీటర్ పెట్రోల్ ధర రూ.103.44 ఉంటే తెలంగాణలో రూ.109.41 ఉందని అదే బీజేపీ పరిపాలిస్తున్న గుజరాత్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.94.44, ఉత్తర ప్రదేశ్ లో రూ.94.70, ఉత్తరాఖండ్ లో రూ.93.82, హర్యానాలో రూ.95.46, గోవాలో రూ.95.36 ఉందని అన్నారు. కాగా కర్నాటక ప్రభుత్వం జూన్ 15 నుంచి పెట్రోల్, డీజిల్‌పై పన్ను పెంచిందని తెలిపారు. దీంతో ఇంధన ధరలు రూ.3 పెరిగాయి. కొత్త ధరలు తక్షణమే అమల్లోకి వస్తాయని కర్ణాటక ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిందని గుర్తు చేశారు. ఎన్నికలు ముగియగానే ప్రజలపై కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ భారం మోపుతోందని దుయ్యబట్టారు.



# యాదవ సంఘం ఆరాధ్య దైవం మైన మల్లికార్జున స్వామి

**- గంగమ్మ దేవాలయానికి 60 వేల ఖర్చుతో మంచినీటి ట్యాంకు నిర్మాణం - పుట్టిన ఊరుని జన్మనిచ్చిన తల్లిదండ్రులు మర్చిపోని జక్కుల అప్పారావు**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్16:** జన్మనిచ్చిన తల్లిదండ్రులను పుట్టిన ఊరుని విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా భారత ప్రభుత్వ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ భారత ప్రభుత్వ భద్రత నిర్వాహంలో విధులు నిర్వహిస్తూ స్వగ్రామమైన పిండిప్రోలు గ్రామంలో మల్లికార్జున స్వామి గంగమ్మ దేవత దేవాలయ పునర్నిర్మాణం నికి సహకారం చేస్తూ యాదవ సంఘం భక్తుల సౌకర్యార్థం సుమారు 65 వేల రూపాయల ఖర్చుతో మంచి నీటి సౌకర్యాన్ని అందించిన దంపతులు జక్కుల అప్పారావు సతీమణి అనూష జక్కుల సురేష్ సతీమణి ప్రత్యూష వారి తండ్రి జక్కుల పెద్ద మాన్సింగ్ జ్ఞాపకార్థం పేరు మీద మంచినీటి ట్యాంకు నిర్మాణాన్ని సుమారు 65 వేల రూపాయలు ఖర్చు చేసి మంచినీటి ట్యాంకును నిర్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మల్లికార్జున స్వామి గంగమ్మ దేవాలయానికి పునర్నిర్మాణానికి సహకారం అందించిన ప్రజలకు పిండిప్రోలు యాదవ సంఘం ప్రజలకు ధన్యవాదాలు అని గుడి నిర్మాణానికి సహకరించాలని గుడి నిర్మాణం కోసం ఏ ఒక్క రూపాయి దాతలు ద్వారా సేకరించిన అది గుడి నిర్మాణానికి ఖర్చు చేయాలని వారు కోరారు. మల్లికార్జున స్వామి గంగమ్మ దేవతామూర్తులు ఆశీస్సులతో యాదవ సంఘం యాదవ సంఘం ప్రజలు సుఖ శాంతులతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో తులతూగాలని యాదవ సంఘం అభివృద్ధి కోరుకునే వారిలో జక్కుల అప్పారావు కుటుంబ సభ్యులు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని వారు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్16:** తొర్రూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1985-1986 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకున్నారు.తమ చిన్ననాటి మిత్రులలో గతించిన 20మందిని గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి అంజలి ఘటించారు. పూర్వ విద్యార్థుల్లో డాక్టర్లు,ఉపాధ్యాయులు,పోలీస్ శాఖలో ఉద్యోగం, వ్యాపారం చేస్తున్నవారు ఇతర వృత్తులలో ఉన్న వారు పాల్గొని సభలో తమను పరిచయం చేసుకుంటూ తాము చదివిన రోజులలోని తీపి గుర్తులను ఉపాధ్యాయులతో పడిన చివాట్లు చిలిపి ఆటలను అన్ని మధుర స్మృతులను గుర్తు చేసుకుని తోటి వారితో అనుబంధాలను పంచుకున్నారు.తాము తమ పిల్లలు ఎలా అభివృద్ధి చెందామో తెలిపారు.గతించిన తమ స్నేహబంధం చిరకాలం అభిలాషించారు.స్నేహానికి ధనిక పేద వర్గాలు లేవని తమ విద్యార్థుల్లో ఎవరికి ఆపద వచ్చిన ఆదుకోవాలని అప్పుడే స్నేహానికి ఉన్న విలువ విశ్వాంతరాలలో చాటుతుందని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమం ఒకరికి ఒకరు సహకరించుకుపోవడం వలన అంతరాలను దూరం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర



మంలో పెరుమండ్ల రవి గౌడ్,మారిపెల్లి వెంకన్న,జి.దయాకర్ రెడ్డి,డా.సోమశేఖర్,కృష్ణారావు, రామ్మోహన్ రెడ్డి,పులి నవీన్, సోమనర్సయ్య,చారి వీరన్న,వీరసోములు,ఇమ్మడి రాము, ఇమ్మడి గీతరాణి, 90కి పైగా పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తా

**- కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్**

**తొలి అక్షరం/మరిపెడ,జూన్16:** మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్య సాధనకు ప్రభుత్వం సహాయ, సహకారం అవసరం ఉందని ప్రముఖ పారిశ్రామిక,వ్యాపార,రాజకీయవేత్త,కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ అన్నారు. హైదరాబాద్ లోని సచివాలయంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామ చంద్రు నాయక్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క,రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ అనిత రామ చంద్రన్ తో సంప్రదింపులు జరిపారు.మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఉత్పత్తి అయ్యే ముడి సరుకు ఆదారితంగా పరిశ్రమలు,ప్రాసెసింగ్ యూనిట్లు,ఐటీ, విదేశీ ఎగుమతులు చేపట్టి మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎందరో యువకులు, విద్యావంతులు అయిన నిరుద్యోగులకు వేల మందికి ఉపాధి అవకాశం ఇచ్చే ప్రణాళికను సీతక్కకు అందించారు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రామచంద్రు నాయక్ సహకారంతో తొలి విడతగా డోర్నకల్ నియోజకవర్గాన్ని మోడల్ గా తీర్చి దిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు భూపాల్ నాయక్ చెప్పారు. 2024 నుండి ఈ దిశగా ప్రయత్నం మొదలు పెట్టి 2025 నుండి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నుండి తన రాజకీయ భవిష్యత్ కోసం ఎమ్మెల్యేగా,ఎంపీగా ప్రయత్నం చేసిన ఆయన భవిష్యత్ భరోసా పేరుతో ప్రజల ముందు ఉంచిన వాగ్దానాన్ని నెరవేర్చే పనిలో ఉన్నారు.రాజకీయ, వర్గ విభేదాలకు తావు లేకుండా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామ చంద్రు నాయక్ లతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మిగత అందరు ఎమ్మెల్యేల సహాయ,సహకారంతో పెద్ద ఎత్తున ప్రణాళి కలు వేస్తున్నట్లు భూపాల్ నాయక్ తెలిపారు. ఇప్పటికే వివిధ వ్యాపార,వాణిజ్య, విదేశీ ఎగుమతి రంగాల్లో ఉన్న తనకు ఇది పెద్ద కష్టం కాదని, తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ ను రోల్ మోడల్ గా చేసేందుకు తను సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం తన లక్ష్యానికి సహాయ, సహకారం అందిస్తే ఆయా పనులు 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తానని ఆయన మంత్రి సీత్సక్కకు



వివరించారు పార్లమెంట్ పరిధిలో తన ప్రాజెక్ట్ పనులు, నివేదికలు,ప్రాతిపదిక స్థలాలు,పరిశ్రమల గుర్తింపు పనుల కోసం సిబ్బంది పనులు చేస్తున్నారని భూపాల్ నాయక్ వివరించారు. ఏది ఏమైనా మహబూబాబాద్ పార్లమెంట్ కు ఈ భూపాల్ నాయక్ రాజకీయాలకుఅతీతంగా చేస్తున్న కృషిని ప్రజలు స్వాగతిస్తున్నారు.

# సామాజిక సేవాలో లయన్స్ క్లబ్ సేవలు భేష్

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్**






**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్16:** సామాజిక సేవలో ముందుండి లయన్స్ క్లబ్ వారు చేపట్టే సేవలు చాలా అభినందనీయం అని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ కొనియాడారు.ఆదివారం నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామంలో లైయన్స్ క్లబ్ వారు నిర్మించినటువంటి విశ్రాంతి ప్రాంగణమును ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు.కాచికల్ గ్రామంలో లైన్స్ క్లబ్ తొర్రూర్ కుందూరు గీతా - రాజేందర్ రెడ్డిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారు నూతనంగా నిర్మింప చేసిన విశ్రాంతి ప్రాంగణంకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిం చిన అనంతరం శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ..ప్రజలకు ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా ఇంతటి బృహత్తరామైన కార్యక్రమాన్ని ప్రజలకు అందించినందుకు వారికి అభినందనలు తెలియ జేస్తూ సామాజిక సేవలో లయన్స్ క్లబ్ వారు చేపట్టే సేవలకు ప్రభుత్వ పరంగా సహకారం అందించడం జరుగుతుందన్నారు.లయన్స్ క్లబ్ భాద్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మి నరసింహ రావు,కిరణ్ కుమార్,రేగూరి వెంకన్న, వేధారి శారద,తంగాలపల్లి వెంకటేష్,తమ్మెర విశ్వేశ్వర్, రావు,గంజి జయపాల్ రెడ్డి,పేరుమాండ్ల రమేష్, తాటికొండ శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,నాయకులు ఇట్టే దేవెందర్ రెడ్డి,పట్నం శెట్టి నాగరాజు,వెన్నం క్రాంతి రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంపాటి రమేష్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్16:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త కాంపాటి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం పిండిప్రోలు ఆయన స్వగృహంలో దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హైదరాబాద్ మాదాపూర్ ఏసిపి పద్మనాభుల శ్రీనివాస్,కాంపాటి రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు,సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కమిటీ సభ్యులు పద్మనాభుల సుధాకర్, కాంపాటి బాబురావు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్,తాతా రవీందర్,చామకూరి కిరణ్,సీనియర్ జర్నలిస్ట్ పప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శారీ ఫంక్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్





**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్16:** మండలంలోని చిన్ననాగారం గ్రామం చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు మునిగంటి కుమార్ కోమల దంపతుల కూతురు వైశాలి శారి ఫంక్షన్‌కు ఆదివారం ముందస్తుగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ హాజరయ్యారు. నూతన వస్త్రాలు అందజేసి చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం నెల్లికుదురు మండల కేంద్రం అమూల్య గార్డెన్ లో జరిగిన వేడుకకు పలువురు హాజరయ్యారు.

## నగరంలో పలుచోట్ల గంజాయి పట్టివేత

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్16 :** హైదరాబాద్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఎస్టీఎఫ్ పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హయత్‌నగర్‌లో ఓ ఇంట్లో గంజాయి ఉందనే పక్కా సమాచారం మేరకు ఎస్టీఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించి 5.070 కేజీల గంజాయిని పట్టుకున్నారు. పక్కా సమాచారంతో సీఐ శ్రీధర్, ఎస్సై జ్యోతి, హెడ్ కానిస్టేబల్ లేకా సింగ్ , కానిస్టేబుళ్లు వికాస్, రాంచెందర్‌లు కలిసి ఒక ఇంట్లో గంజాయి దాచి ఉంచారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించారు.ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్న ఆర్. తిరుపతి, ఆర్.సాయి కిరణ్, సి. గణేష్ వీర మురళీ అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. మరొక ఘటనలో అప్పర్ దూళిపేట్ ప్రాంతంలోని బలరామ్ గల్లీలో ఇద్దరు మహిళలు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు మహిళల వద్ద 1.4 కేజీలు గంజాయిని పట్టుకున్నారు. శాలిని, రిషి సింగ్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# గుడుంబా రహిత గ్రామంగా రాజుల కొత్తపల్లి

**-వరిపల్లి అనిల్ కుమార్**



**తొలి అక్షరం/నెల్లికుదుర్,జూన్16:** మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామం గుడుంబా రహిత గ్రామంగా అందరి సహకారంతో సాధ్యమైందని గుడుంబా రహిత గ్రామం కోసం పోరాడిన వరిపల్లి అనిల్ కుమార్ అన్నారు.ఆదివారం గుడుంబా పై గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. దీనికి నెల్లికుదురు పోలీసులు కిరణ్, శ్రీనివాస్ లు హాజరై గ్రామస్తులను మరింత చైతన్య పరిచి అభినందించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో గుడుంబా అరికట్టడానికి ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు,జాయింట్ కమిషన్ కమిషనర్ ఖురేషి,వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, తొర్రూరు సిఐ ఎస్ఐలు ప్రవీణ్,అనిల్ కుమార్ ల సహకారం ఎంతో ఉందన్నారు.పట్టుదల కృషి సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ లేదని చెప్పారు.మళ్ళీ మన గ్రామంలో ఎవరైనా నాటు సారా తయారీకి, విక్రయానికి పాల్పడినట్లయితే జిల్లా కలెక్టర్ కు సమాచారం అందజేసి ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్, పెన్షన్, నల్ల, రైతు బంధు తదితర పథకాలను అందకుండా చేస్తామని హెచ్చరించారు.కాగా వరి పెల్లి అనిల్ కుమార్ సంకల్పం,సహకరించిన యువకులు వరిపెల్లి సురేష్, బుట్టి అనిల్,తూల్ల రవి కృషిని,అధికారుల ప్రోత్సాహాన్ని గ్రామస్తులు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# 37 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రబృందం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్16:** 37 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రబృందం స్థానిక ఒక ప్రైవేట్ హొటల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆనాటి వారి మధుర స్మృతులను తలుచుకొని మై మరిచిపోయారు.వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల 1984 –87 లో బిఎస్సి బిజెడ్సి తెలుగు మీడియం చదివిన విద్యార్థులు 37 ఏళ్ల తర్వాత అపూర్వ సమ్మేళనం అంటూ ఓ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించి వారి వారి అనుభవాలను పంచుకున్నారు.పాల్గొన్న వారు వివిధ రంగాలలో మంచి స్థాయిలో స్థిరపడ్డ వారు కావటం గమనార్హం. ఈ కార్యక్రమంలో మమత వైద్య కళాశాల సత్యనారాయణ రెడ్డి,ప్రముఖ సైకాలజిస్ట్ బండి గణేష్, జూలూరుపాడు ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు కేవీ కృష్ణారావు,బుజ్జిమల్ల వెంకటేష్, వరంగల్ కి చెందిన సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, టి.ఉపేందర్ రెడ్డి,ప్రముఖ న్యాయవాదులు గంగాధర్, రామానుజం,పిఆర్టియు జనరల్ సెక్రెటరీ రంగారావు తదితరులు ఉన్నారు.

# హ్యాపీ ఫాథర్స్ డే జన్మనిచ్చి బ్రతుకునిచ్చినా భవిష్యత్‌కు...

**- తండ్రి తాడూరి సంపత్ ఆశా హరినాథ్**

**- కంటిపాపలా..చంటిబిడ్డలా చూసుకునే మా..బాపుకు వందనం**

**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్16:** వేసి నేను తండ్రినైనా..ఇప్పటికీ నాకు కష్టం అన్నదే తెలియకుండా..నన్ను కంటిపాపలా..చంటిబిడ్డలా చూసుకునే మా..బాపుకు వందనం.మన కుటుంబం సుఖంగా బ్రతకాలని,నువ్వు ఎన్ని కష్టాలు పడ్డావు బాపు మేము ఎక్కివచ్చిన ప్రతి మెట్టు నువ్వే బాపు పురిటిలోనే పోయిందనుకున్న నా ప్రాణాన్ని పొదవిపట్టి సమాజంలో నన్ను ఒక వ్యక్తి గా నిలిపిన శక్తి వి నువ్వే బాపు.ఈ ప్రపంచంలో నిన్ను మించిన వారు నాకెవరూ లేరు.మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించమని దేవున్ని వేడుకుంటూబాపు.హ్యాపీ ఫాథర్స్ డే.



# మైనర్ బాలికపై అఘాయిత్యానికి నిందితులను కఠినంగా శిక్షించాలి

**- ప్రజా సంఘాల డిమాండ్**






**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్16:** మియాపూర్ నడిగడ్డ తండాలో ఈనెల 7న మిస్సయిన చిన్నారి బానోతు వసంత పై అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.ఆదివారం నడిగడ్డ తాండ నుండి మియాపూర్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బానోతు వసంత కు సంఘీభావంగా కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీ దేవనూర్ లక్ష్మి అధ్యక్షత జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎఫ్డి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అంగడి పుష్ప మాట్లాడుతూ..పొట్టకూటి కోసం హైదరాబాద్ నగరంలోని నడిగడ్డ మియాపూర్ నడిగడ్డ తాండకు వలస వచ్చిన దంపతుల కూతురు చిన్నారి బానోతు వసంత ఈనెల 7న ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ఆచూకీ తెలుపకపోవడంతో వారం రోజుల తర్వాత చిన్నారి మృతదేహం పొదలలో దొరకడం జరిగిందన్నారు. చిన్నారి మృతి దేహం ఎవరో అత్యాచారం చేసి తర్వాత హత్య చేసి పొదలలో పడేసినట్లుగా నిర్ధారణ అవుతుందని అన్నారు.చిన్నారి వసంత మృతి దేహం దొరికి 24 గంటలవుతున్న పోలీసులు ఇప్పటివరకు జరిగిన పరిణామాన్ని పసిగట్టకపోవడం విడ్డూరమని ఆరోపించారు.ముమ్మాటికి చిన్నారిని తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టి అత్యాచారం చేసి హత్య చేసినట్లుగానే అర్థం అవుతుందని అన్నారు.చిన్నారి వసంత పై జరిగిన అఘాత్యానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా ఏలాంటి ఒత్తులు లోను కాకుండా స్థానిక పోలీసులు కఠినంగా శిక్షించాలని,ఇట్టి చిన్నారి వసంత మృతి పూర్వపరాలను వెంటనే సేదించాలని, ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగా మానసికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ఏఐఎఫ్ డివై గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ..ఎలాంటి మిస్సింగ్ కేసులైన నేరపురితమైన కేసులైన 24 గంటలలో సేదించే పోలీసులు చిన్నారి వసంత కనపడట్లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే పోలీసులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.వసంత మృతి వెనకాల ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్న కఠినమైన చర్యలకు ప్రభుత్వం,ఉన్నత అధికారులు,పోలీసులు తక్షణం పూనుకోవాలని లేకపోతే భవిష్యత్ ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి,ఏఐఎఫ్ డిబ్ల్యు రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి,మహిళా నాయకుల, జయలక్ష్మి,జి.శివాని,జి లలిత, ఈశ్వరమ్మ, విమల,కళ్యాణిబాయి, వీరమని బాయి,కమలబాయి,శ్వేతబాయి,పార్టీ నాయకులు తుకారాం,నర్సింహా,రమేష్,శంకర్ నాయక్‌లు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 ఫోన్ చేయాలి - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్16:** విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్నిచోట్ల వింటున్నట్లు, వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఆర్థిక,ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉపముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు..ఈ రాష్ట్రంలో ఎవరికి ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేయవచ్చని తెలిపారు.కాల్ సెంటర్ కు ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.ఫిర్యాదులు అన్ని ఆన్లైన్ లో రికార్డు అయి ఉంటాయని వివరించారు.ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు 108 అంబులెన్స్ కు ఏ విధంగా అయితే ఫోన్ చేస్తారో,విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 ఫోన్ చేయాలని డిప్యూటీ సీఎం కోరారు.విద్యుత్ రంగ పరిస్థితిపై ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టామన్నారు. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారన్నారు.గత ప్రభుత్వ విద్యుత్ శాఖ మంత్రి కోరిన వెంటనే సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారన్నారు. ఈ విషయాలన్నీ అసెంబ్లీలో రికార్డు అయి ఉన్నాయి,ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని ఆయన తెలిపారు. న్యాయవిచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారన్నారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పినట్లు, దానిపై కమిటీ కూడా వేసామని, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలను ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం అన్నారు.దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా,ప్రజలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెనకటేశ్వర రావు,ఎస్ఇ.ట్రాన్స్ కో సురేందర్, పిఆర్ఎస్ఇ చంద్రమౌళి, ఇ.ఇ.వెంకటరెడ్డి, కె.వి.కె శ్రీనివాస్,తహసీల్దార్ పూర్ణ చందర్,ఎపిడిఓ రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**తొలి అక్షరం/చిగురుమామిడి, జూన్ 16:** ప్రజా సమస్యలను పరిష్కారించడమే తన లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. అదివారం మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజలు ఇచ్చిన వినతిపత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనకు ప్రజా సేవ చేయడానికి చక్కటి అవకాశం ఇచ్చారని, తానే స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు విని పరిష్కారిస్తానని అన్నారు. నియోకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవలందిస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ గీకురు రవీందర్, కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారయణరెడ్డి, సాంబారి బాబు, కర్ణకంటి మంజులారెడ్డి, ముప్పిడి దేవేందర్‌రెడ్డి, పోలు స్వప్న, పచ్చిమట్ల లక్ష్మి, ఓరుగంటి భారతిదేవి, రాములు పాల్గొన్నారు.



# నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసం పొందాలి



**తొలి అక్షరం/నల్లగొండ, జూన్ 16:** నాణ్యమైన సేవలతో ప్రజల విశ్వాసాన్ని పొందాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా నిర్మించిన త్రిపుర ఇన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో త్రిపుర ఇన్‌ను నిర్మించడం అభినందనీయమని నిర్వాహకులు వేనేపల్లి లక్ష్మణ్‌రావు, గోన విష్ణువర్ధన్‌రావులను అభినందించారు. త్రిపుర ఇన్ నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణానికి దూర ప్రాంతాల నుంచి జిల్లాకేంద్రానికి వచ్చే వ్యాపారస్తులు, రాజకీ య ప్రముఖులు, వీఐపీలు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు బస చేయడానికి విలాసవంతమైన సౌకర్యాలతో నిర్మించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ రూమ్స్, డీలక్స్ రూమ్స్, డీలక్స్ ప్లస్ రూమ్స్‌లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. 24గంటల పవర్ బ్యాకప్ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో చందర్‌రావు, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, గుమ్ముల మోహన్‌రెడ్డి, బండారు ప్రసాద్, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, బోయినపల్లి జగన్మో హన్‌రావు, రావిరాల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వెంకట్‌రెడ్డి, పాండురంగారావు, వేనేపల్లి సాత్విక్‌రావు పాల్గొన్నారు.

# నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు

**- మంత్రులు శ్రీధర్ బాబు,దనసరి అనసూయ సీతక్క - బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ అండదండలు - బాధిత కుటుంబానికి రైస్ మిల్ ద్వారా ఐదున్నర లక్షలు - రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో రెండున్నర లక్షల నష్ట పరిహారం - చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ లో ఉద్యోగం కల్పన - సుల్తానాబాద్ కాట్నపల్లి గ్రామ సంఘటన బాధితురాలి కుటుంబానికి పరామర్శ**









**తొలి అక్షరం/సుల్తానాబాద్,జూన్ 16:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్ లో జరిగిన సంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర పంచాయితీ రాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో మమత ఇండస్ట్రీస్ వద్ద ఇటీవల 6 ఏళ్ళ పసిపాపపై జరిగిన సంఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు,దనసరి అనసూయ సీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,చింతకుంట విజయరమణా రావు లతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం సుల్తానాబాద్ లో మీడియా ప్రతినిధులతో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ పసిపాప తల్లిదండ్రులు నిద్రపోయే సమయంలో రైస్ మిల్లులో పని చేసే బీహార్ కు చెందిన వ్యక్తి తల్లిదండ్రుల దగ్గర నుంచి పాపను ఎత్తుకు వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గం,ఎంపీ,సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని,బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని,అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ మరింత భద్రత కల్పన,నిఘా పెంపు,డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.నేరం చేసిన వ్యక్తులకు సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని,భవిష్యత్తులో పోలీసు కార్యక్రమాలు పటిష్టం చేస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం రైస్ మిల్ లో పనిచేస్తున్న దంపతుల 6 సంవత్సరాల బాలికను బీహార్ కు చెందిన నిందితుడు అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని అన్నారు.బాలిక అదృశ్యంపై సమాచారం అందిన వెంటనే నిమిషాలలో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తనిఖీలు చేసి సంఘటన స్థలంలో విచారించి నిందితుడిని పట్టుకున్నారని,అప్పటికే ఆ బాలిక చనిపోయిందని అన్నారు.మానవ ప్రపంచం క్షమించరాని నేరాన్ని నిందితుడు చేశాడని,పూర్తి స్థాయి వివరాలు తెలుసుకునేందుకు మంత్రి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి రావడం జరిగిందని,ఆ చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించామని అన్నారు. చిన్నారి బాలికను ఆ కిరాతకుడు దారుణంగా హత్య చేయడమనేది ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణించిందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు.ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరిత గతిన శిక్ష పడే విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు.పోలీసులకు సమాచారం అంది బాలిక ఆచూకీ తెలుసుకునే లోపే నిందితుడు ఆ బాలికను హత్య చేయడం,ఒక గంట వ్యవధిలో ఇది జరగడం దురదృష్టకరమని నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పెద్దపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఈ సంఘటనపై మంత్రుల బృందం ఎంపీ,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ,డ్రగ్స్, గంజాయి,మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నారని గమనించామని అన్నారు. డ్రగ్స్,గంజాయిని ఉక్కు పాదంతో అణిచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని,వ్యక్తి యొక్క ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం డ్రగ్స్, గంజాయి నష్టం చేస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిందితులకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన శిక్ష పడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని,నిందితుడికి త్వరగా శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగు విధమైన జాగ్రత్త చర్యలు పోలీస్ కమీషనర్ చేపట్టడం జరుగుతుందని,ప్రతి ఇంటిలో పనిచేసే డొమెస్టిక్ హెల్పర్,ప్రతి పరిశ్రమలో పనిచేసే వర్కర్ల బ్యాక్ గ్రౌండ్ చెక్ చేసిన తర్వాతే వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని,ఇది ప్రత్యేకంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. డ్రగ్స్,గంజాయి మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని మంత్రి తెలిపారు.బాధిత కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేరని,ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ తో చర్చించి ఉద్యోగం కల్పించనున్నట్లు, వారికి సొంత ఇంటి మంజూరు,ఆ తల్లిదండ్రుల వద్ద ఉన్న మరో పాప చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్ లో జరిగిన చిన్నారి సంఘటన పట్ల యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందని,సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్ నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం,అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కలిసి చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరపున మరో రెండున్నర లక్షల పరిహారం అందించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఈ ప్రాంతంలో దాదాపు 200 పైగా రైస్ మిల్లులు ఉంటాయని,చాలా కాలంగా సీజన్ సమయంలో ఒరిస్సా,బీహార్,మధ్యప్రదేశ్ నుంచి కార్మికులు ధాన్యం కొనుగోలు సమయాల్లో వచ్చి పని చేస్తారని, ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగ లేదని,దీని పట్ల చాలా బాధపడుతున్నా మని అన్నారు.ఈ పర్యటనలో మంత్రుల వెంట డిసిపి ఎం.చేతన, ఏసిపిలు గజ్జి క్రిష్ణ,రమేష్,సిఐ క్రిష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్య శారదా దేవి



**తొలి అక్షరం/వరంగల్, జూన్ 16:** వరంగల్ జిల్లా నూతన కలెక్టర్ గా డాక్టర్ సత్య శారదా దేవి బాధ్యతలు చేపట్టారు. వరంగల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన పి ప్రావీణ్య హనుమకొండ కలెక్టర్ గా బదిలీ పై వెళ్లారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా వరంగల్ జిల్లా కలెక్టర్ గా డాక్టర్ సత్య శారదా దేవిని నియమించడంతో ఆదివారం ఆమె కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి

**- విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్**

**తొలి అక్షరం/మొగుళ్లపల్లి, జూన్ 16:** విద్యుత్ వినియోగదారులకు చేరువయ్యే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ లబ్ధిదారుల ఫిర్యాదులు తీసుకొని సకాలంలో పరిష్కరించేందుకు డివిజన్, సబ్ డివిజన్ సెక్షన్ ఆఫీసులలో ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యు త్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యుత్ ప్రజావాణిని పటిష్ట పరచడంలో భాగంగా సమీక్షలు నిర్వహించి, వినియోగదారులు చేసే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలను తీసుకుంటామన్నారు. కావునా మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏఈ ప్రమోద్ విద్యుత్ వినియోగదారులకు సూచించారు.

## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం హర్షణీయం..

**- బ్యాంకెట్ హాల్ ప్రారంభించిన నీలం మధు..**



**తొలి అక్షరం/పటాన్ చెరువు, జూన్ 16:** యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగాల్లో ముందుకు వెళ్లడం హర్షనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం పటాన్చెరువు మండలం ముత్తంగి గ్రామపంచాయతీ పరిధిలో లక్ష్మ రెడ్డి,రవీందర్, నాగేంద్ర, నరేందర్ గార్ల సిరి బ్యాంకెట్ హాల్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారంగంలో రాణిస్తూ ఉపాధి కల్పనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఉద్యోగాల వైపే కాకుండా తమ సొంత కాళ్లపై నిలబడి ఉపాధి పొందుతూ ఉద్యోగాలు కల్పించే దిశగా ముందుకు సాగడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. యువతతోనే దేశ భవిష్యత్తు అని, అలాంటి యువతకి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొట్టు అశోక్,సంజీవ్,నారాయణ రెడ్డి,ప్రవీణ్, రాజు,బాలరాజు,అనిల్,కృష్ణ, మహిపాల్ రెడ్డి, నర్సింహా, వీరన్న,వెంకటేశ్,మురళీ, తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిలో యువకుడు గల్లంతు



**తొలి అక్షరం/కాళేశ్వరం,జూన్ 16:** గోదావరిలో స్నానం చేస్తూ యువకుడు ఆదివారం గల్లంతయ్యాడు.ఈ ఘటన మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో చోటుచేసుకుంది. ఎస్సై భవానిసేన్ తెలిపిన వివరాలిలా. వరంగల్ కు చెందిన గరికపాటి అఖిల్ (19) ఆదివారం కాళేశ్వరం వచ్చారు.అందులో భాగంగా స్నానం చేయడానికి గోదావరిలోకి దిగాడు.ఈ క్రమంలో యువకుడు గల్లంతయ్యాడన్నారు.సమాచారమందుకున్న తమ సిబ్బంది నదీతీరానికి చేరుకుని గాలింపు చర్యలు సాగిస్తున్నట్లు తెలిపారు.

## ఓం నమః శివాయ

**- నేడు పర్వతాల శివాలయం భక్త మహాశయులకు అన్నదాన కార్యక్రమం**



**తొలి అక్షరం/పర్వతగిరి, జూన్ 16 :** నేడు సోమవారం మన పర్వతాల శివాలయం ప్రాంగణం లో భక్తులచే సామూహిక అర్చన ఉదయం 10:00 గం.. తదుపరి మధ్యాహ్నం 12:00 అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి దైవ కార్యాన్ని దిగ్విజయం చేయాలని ఆలయ భక్త బృందం, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి: ఏఐఎస్ఎఫ్

**- కామాంధుడి దిష్టిబొమ్మ దగ్ధం**







**తొలి అక్షరం/భూపాలపల్లి, జూన్ 16:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ఆరు సంవత్సరాల బాలికపై జరిగిన అత్యాచార, హత్య ఘటనకు నిరసిస్తూ నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేల్ల జోసెఫ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాల్లో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ ఉపాధి కోసం రైస్ మిల్లులో పనిచేస్తూ జీవనం గడుపుతున్న వ్యక్తి అభం శుభం తెలియని ఆరు సంవత్సరాల పసిపాపను తల్లి పక్కనే పడుకున్న పసిపాపను తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని వెంటనే ఉరి తీయాలని అంబేద్కర్ సెంటర్ వద్ద నిందితుడి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ నిరసన తెలియజేశారు. తెలంగాణలో ఇదివరకు కూడా అనేక ఘటనలు జరిగిన ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు విహరిస్తుంది అని పసిపాపలు ఎంతమంది తన ప్రాణాలను పోడగొట్టుకుంటారని ప్రభుత్వంపై మండిపడ్డారు. వెంటనే నిందితుడిపై ఫోక్సో చట్టం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తామని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా 14 సంవత్సరాల లోపు ఆడపిల్లలపై అత్యాచారం,హత్యలు చేస్తే బహిరంగంగా ఉరి తీయడానికి చట్టం చేయాలని జోసెఫ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పోతుల పవన్, పంగ మహేందర్, జడల రాజేశ్వరి, గోలి లావణ్య, రేవెల్లి రాధిక, కసర బోయిన ఓంకార్, మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, చల్లూరి రక్షిత తదితరులు పాల్గొన్నారు..

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క

**- 20 వేల కోట్ల రుణాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం - మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు. ఐక్యతను అభివృద్ధిని సాధిస్తున్నాం - కుటుంబానికి భారం కాకుండా ప్రభుత్వమే పెండింగ్ లోన్లను చెల్లిస్తుంది**




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20 వేల కోట్ల రుణాలు అందించాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. గత ఏడాది కేవలం 15,400 కోట్ల రుణాలు ఇచ్చారని వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సర రుణ ప్రణాళికను సీతక్క శనివారం విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహిళా సంఘాలకు రూ. పది వేల లోన్ ఇవ్వాలంటేనే బ్యాంకులు భయపడేవన్నారు. ఇప్పుడు మహిళా సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణాలు అందుతున్నాయన్నారు. మహిళా సంఘాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు. ఐక్యతను అభివృద్ధిని సాధిస్తున్నమని సీతక్క తెలిపారు. పేదలకు పేదలే బందువులుగా ఉంటారన్నారు. అందుకే పేదలకు ప్రభుత్వమే అండగా ఉండి అభివృద్ధి పథాన నిలపాలన్నదే మా సంకల్పమని స్పష్టం చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఇంకా మహిళా సంఘాలు బల పడాలని మంత్రి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలకే బ్యాంకర్లు వెళ్లి మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వాలని ఆదేశించారు. తమ అవసరాలు తీరుస్తారనే విశ్వాసాన్ని బ్యాంకులు కల్పించాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను పారిశ్రామికవెత్తలుగా చేయడానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ స్టిచ్చింగ్ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించామని పేర్కొన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాంలు విద్యార్థులకు అందించిన చరిత్ర మహిళా సంఘాల కే దక్కుతుందని కొనియాడారు. మహిళా సాధికారతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందంజలో ఉన్నపుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘ సభ్యులకు జీవిత భీమా కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. కుటుంబానికి భారం కాకుండా ప్రభుత్వమే పెండింగ్ లోన్లను చెల్లిస్తుందని స్పష్టం చేశారు. మహిళలు కొత్త ఉపాధి అవకాశాలు ప్రతిపాదించండి, బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని. ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశానికి ప్రధానిగా సేవలందించారని గుర్తుచేశారు. సోనియాగాంధీ చొరవ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని. సమాజంలో సగభాగమైన మహిళలు ఆనందంగా ఉండాలన్నారు. అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు.

# నీట్ యూజీ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్రం తీరుపై మండిపడ్డ కేటీఆర్

**- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకోని కేంద్రం- ఓవైపు గ్రేస్ మార్కుల గందరగోళం.. మరోవైపు పేపర్ లీకేజీల వ్యవహారంతో తల్లిదండ్రుల్లో ఆందోళన - పరీక్షా పే చర్చ నిర్వహించే ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు.. నీట్ వ్యవహారంపై స్పందించాలి - మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టాలి..వెంటనే బాధ్యులను శిక్షించాలి - కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలి - కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి రాసిన బహిరంగ లేఖలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** కష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు బీహార్ లో 30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్ పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోడీ సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు... ప్రతీసారి విద్యార్థులతో పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని.. కీలకమైన నీట్ పరీక్షపై మాత్రం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు, లక్షలాదిమంది తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి రాసిన బహిరంగ లేఖలో కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్ లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావటం ఎన్నోరకాల అనుమానాలకు తావిస్తోందని ధ్వజమెత్తారు. అందులో కూడా ఒకే సెంటర్ నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే.. పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతోందన్నారు. ఒక్క మార్కు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయని, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. అలాంటిది.. ఇంత ఒకే సెంటర్ లో ఇంతమంది విద్యార్థులకు పెద్దమొత్తంలో మార్కులు రావడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. అలాగే ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించటం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు.. అసలు ఈ వ్యవహారం బయటకు రాగానే పూర్తిస్థాయిలో విచారణకు ఆదేశించాల్సిన కేంద్రం ప్రభుత్వం ఎందుకు ఈ అంశాన్ని ఇప్పటిదాకా పట్టించుకోలేదని నిలదీశారు. పైగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. లక్షల మంది విద్యార్థులు ఎన్ని ఫిర్యాదులు చేసిన కేంద్రం స్పందించ లేదని, పలువురు ప్రముఖులు సుప్రీంకోర్టులో కేసు వేసినా ఒక్క వివరణ కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంత వరకు కూడా కేంద్రం ఈ అంశాన్ని పట్టించుకోకపోవటం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చాలా చిత్రమైన సమాధానాలు చెప్పిందన్నారు. ఈ ఏడాది 1563 మందికి గ్రేస్ మార్కులు కలిపినట్లు చెబుతోందని, అసలు నీట్ లాంటి ఎగ్జామ్ లకు గ్రేస్ మార్కులు కలిపే విధానమే లేదని, అయినప్పటికీ ఎందుకిలా చేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 1563 మంది విద్యార్థులకే ఎందుకు గ్రేస్ మార్కులు ఇచ్చారో.... దానికి ఏ ప్రాతిపదికను తీసుకున్నారో స్పష్టం చేయటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. o4, -1 విధానం ఉండే ఈ ఎగ్జామ్ లో సాధ్యం కాని విధంగా కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావటం కూడా మొత్తం గ్రేస్ మార్కుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ మొత్తం అంశం వివాదం కావటంతో ఇప్పుడు ఎన్టీఏ 1563 మందికి విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చామని వాటిని ఉ వ స ం హ ర ి ం చ ు క ు న్న ట్ల ు ప్రకటించిందన్నారు. గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని లేదంటే గ్రేస్ మార్కులు లేకుండా ఉన్న ర్యాకింగ్ నే జత చేస్తామని పూటకో మాట మాట్లాడుతోందని మండిపడ్డా రు.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను ప్రమాదంలోకి నెట్టి ఇప్పుడు వాస్తవాలు బయటకు రాకుండా నానాతంటాలు పడుతు న్నారని మండిపడ్డారు. ఒక్క గ్రేస్ మార్కుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని స్పష్టంచేశారు. దీనికి బలం చేకూరే విధంగా గుజరాత్, బీహార్ లో పోలీసులు నీట్ లో అవకతవకలు పాల్పడిన కొంతమందిని అరెస్ట్ చేశారని, వరుసగా బయటపడుతున్న వివాదస్పద వ్యవహారాల కారణంగా నీట్ ఎగ్జామ్ తీరుపై విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా అనుమానాలు బలపడుతున్నాయన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా నీట్ ఎగ్జామ్ ను పెద్దసంఖ్యలో విద్యార్థులు రాశారని, నీట్ లో జరిగిన గ్రేస్ మార్కులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా తెలంగాణ విద్యార్థులు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు మన రాష్ట్ర ఎంపీలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించే విధంగా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు, ఎంపీలు ఎన్డీఏ సర్కారుపై ఒత్తిడి తేవాలని కోరారు. ఇంత జరగుతున్నా ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాల్సిన అవసరముంది. లక్షలాది విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించిన ఈ అంశంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, వెంటనే ప్రధాని దీనిపై స్పందించి మొత్తం అవకతవకలకు బాధ్యులెవరన్నది దేశ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.. నీట్ లో జరిగిన అవకతవకల కారణంగా నష్టపోయిన విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, వారికి న్యాయం చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందులో ఎన్టీఏ - పాత్ర పై అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని, పేపర్ లీకేజీలకు పాల్పడిన వారితోపాటు.. అక్రమంగా లబ్దిపొందిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అత్యంత ప్రతిష్టాత్మక నీట్ ఎగ్జామ్ మాత్రమే కాదు... దేశంలోని ఎన్నో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఎన్టీఏ ఆధ్వర్యంలోనే జరుగుతున్నందున తాజాగా బయటపడ్డ వివాదస్పద అంశాల కారణంగా ఎన్టీఏ పై విద్యార్థులు నమ్మకం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందన్నా రు. నీట్‌లో అక్రమాల కారణంగా కష్టపడి చదివిన మన విద్యార్థుల కు ఎలాంటి నష్టం జరిగినా అసలు ఊరుకునే ప్రసక్తే లేదని, వారి తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టంచేశారు.




## రామోజీ రావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీ ఈటెల





**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** రామోజీరావు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించిన మల్కాజ్గిరి ఎంపీ రామోజీరావు గారి ఆశీస్సులు ఈటల రాజేందర్. శైలజ కిరణ్ మరియు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారితో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు నవజీవన్ రెడ్డి, లచ్చి రెడ్డి, సురేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## బక్రీద్ పండుగ సెలవు కాబట్టి ప్రజావాణి రద్దు

**తొలి అక్షరం/భూపాలపల్లి, జూన్ 16:** 17వ తేదీ సోమవారం బక్రీద్ పండగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్య క్రమం రద్దు చేసినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ సెలవు దినము కావున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి దరఖా స్తులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావొద్దని ఆయన తెలిపారు.

## ఆర్బీఐకి అంతర్జాతీయ అవార్డు



**తొలి అక్షరం/ముంబాయి,జూన్ 16:**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అంతర్జాతీయ అవార్డు లభించింది.లండన్ కు చెందిన పబ్లిషింగ్ హౌస్'సెంట్రల్ బ్యాంకింగ్' ఆర్బీఐ కి రిస్క్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందించింది.ఆర్బీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోరంజన్ మిశ్రా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.రిస్క్ కల్చర్, అవేర్నెస్ ను పెంపొందించినందుకు గాను అవార్డు అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కలెక్టర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 16 :** ములుగు జిల్లా నూతన కలెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంత్రి సీతక్క ను పూల మొక్కతో మర్యాదపూర్వకంగా కలిసి న కలెక్టర్ టి.ఎస్ దివాకర ఐఏఎస్.కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి, గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

## భూ వివాదంపై డీఎస్పీ విచారణ

**తొలి అక్షరం/బెజ్జూరు,జూన్ 16:** బెజ్జూరు మండలం మర్తిడి శివారులో భూవివాదంపై ఆదివారం కాగజ్‌నగర్ డీఎస్పీ విచారణ జరపారు. సర్వేనెంబరు 167/2, 167/3, 167/4లో 34.30 ఎకరాల భూమి కాగజ్‌నగర్‌కు చెందిన గజ్జెల సురేష్ తోపాటు అన్నదమ్ములపై పట్టా ఉండగా ఆ భూమిలో భూపాలపల్లి జిల్లాకు చెందిన భిక్షపతిగౌడ్ అనేవ్యక్తి అడ్డపడి దున్నడంతో వివాదం తలెత్తింది. ఆ భూమిపై డీఎస్పీ కరుణాకర్ విచారణ జరిపారు. భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించారు. సమగ్రవివరాలు రాబట్టేందుకు తహసీల్దా ర్‌కు లేఖ రాస్తామని డీఎస్పీ పేర్కొన్నారు. ఆయనవెంట కౌటాల సీఐ సాదిక్‌పాషా, ఎస్సై విక్రం ఉన్నారు.

